గ్రామ విద్య ప్రాజెక్టు ప్రారంభం

భైంసా, ఆగస్టు, 1 : భైంసా మండలంలోని చుచుంద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ విద్య ప్రాజెక్టును ప్రారంభించారు. గ్రామీణ విద్యార్థులకు చదువుతో పాటు చక్కని సంస్కారాలు నేర్పేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తపస్ జిల్లా అధ్యక్షుడు జీ. రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు పీ. సురేశ్, ఉపాధ్యాయులు గణపతి, పండరి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఆర్పీఎఫ్ స్టేషన్ తనిఖీ

ఎదులాపురం, ఆగస్టు 1 : ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లోని ఆర్పీఎఫ్ స్టేషన్‌ను డీఐజీ ఎండీ షాదాన్ జెబ్ ఖాన్ గురువారం తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అంతకుముందు డీఐజీని ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు.

అంబులెన్స్ సర్వీస్ ప్రారంభం

ఎదులాపురం, ఆగస్టు 1 : బెస్ట్ ఫ్రెండ్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్ సర్వీస్ సేవలను గురువారం రిమ్స్ దవాఖానలో డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి, న్యాయవాది భావన, బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, సభ్యులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

గుడిహత్నూర్, ఆగస్టు 1: గుడిహత్నూర్ మండలంలోని తోషం-పూనగూడలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ (మహిళ) పోస్టు ఖాళీగా ఉందని, ఆసక్తి గలవారు ఈ నెల 3లోగా ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో ఆర్ నారాయణ తెలిపారు. 10వ తరగతి పాస్, 25నుంచి 55 ఏళ్ల లోపు ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

బాసరలో మహిళ మృత దేహం లభ్యం

బాసర, ఆగస్టు 1 : బాసర గోదావరి ఘాట్ నం.2 వద్ద గురువారం సుమారు 25 నుంచి 30 ఏళ్ల వయస్సు గల మహిళ మృత దేహం లభ్యమైనట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. వివరాలు తెలిస్తే 8712659540 నంబర్‌కు తెలియజేయాలని సూచించారు

విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి

ఉట్నూర్, ఆగస్టు 1 : విద్యార్థినులు అన్ని రంగాలలో రాణించాలని ఐటీడీఏ జీసీడీవో మెస్రం ఛాయ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల హస్టల్‌లో శిశు సంక్షేమశాఖ మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

WANTED
స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న HIV ఎయిడ్స్ నివారణ కార్యక్రమము (టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్) మంచిర్యాల సైటిలో పనిచేయడానికి ప్రాజెక్ట్ మేనేజర్ ఒకరు కావలెను. (అర్హత: M.S.W) లేదా M.A సోషియాలజీ, సాలరి: 21,000/-TA 1400 మరియు మంచిర్యాల & చెన్నూరు సైటిలో పనిచేయడానికి ఔట్ రీచ్ వర్కర్లు 5 మంది అర్హత: Inter Pass గౌరవ వేతనం 10,500 + TA 1500 & మహిళ పీర్ ఎడ్యుకేటర్‌లు (10th P/F) గౌరవ వేతనం 4000+ TA 600 HIV నివారణలో పనిచేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. చివరి తేది: 06-08-2024 సాయంత్రం 5-00 గం||ల వరకు.
సెల్: 9160131143, 8019616823

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

తాంసి : సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీంపూర్‌లో..

బోథ్‌లో..

బజార్‌హత్నూర్ లో

నేరడిగొండలో..

తలమడుగులో..

సీఎం వ్యాఖ్యలపై భగ్గుమన్న నిరసనలు

- దిష్టి బొమ్మలను దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు
- మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 1: శాసనసభలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నిర్మల్ పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము ఆధ్వర్యంలో గురువారం ఆందోళనలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ గా వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.సుభాష్‌రావు, పూదరి నరహరి, నజీర్ అహ్మద్, అనిల్, నయీం, అక్రం, ఆకాశ్, విశాల్, సందీప్, రిజ్వాన్, చౌష్, తదితరులు ఉన్నారు.

బోథ్, ఆగస్టు 1 : బోథ్‌లో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సురేందర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, మల్లెపూల సుభాష్, నాయకులు ఎల్క రాజు, నరేందర్, ప్రవీణ్, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్, ఆగస్టు 1: గుడిహత్నూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జీ తిరుమల్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, జిల్లా, మండల నాయకులు జాదవ్ రమేశ్, జాదవ్ భీంరావ్, తెలంగే మాధవ్, ససానే సిద్ధార్థ్, కేంద్రే దిలీప్, నక్క భూమన్న, సంతోష్‌గౌడ్, సాయి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఆగస్టు 1 : సిరికొండలో సీఎం దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రోహిదాస్, మల్లేశ్, రాజు, మారుతి, గణేశ్, సాయన్న, రాజు, కృష్ణ, విజయ్ పాల్గొన్నారు.

భీంపూర్, ఆగస్టు 1: భీంపూర్‌లో సీఎం దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో భీంపూర్ మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, నాయకులు జహూర్ అహ్మద్, సంజీవ్‌రెడ్డి, మార్సెట్టి అనిల్, ధరంసింగ్, మడావి లింబాజీ, బాదర్, బొంత నితిన్, రవీందర్‌జాదవ్, అఫ్రోజ్, సీహెచ్ శంకర్, రహూఫ్, వెంకటి యాదవ్, ధన్‌రాజ్ చౌహాన్, దినేశ్ తదితరులున్నారు.

నేరడిగొండ, ఆగస్టు 1 : నేరడిగొండలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి, దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, నాయకులు సయ్యద్ జహీర్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ వైస్ ఎంపీపీ ఏలేటి మహేందర్‌రెడ్డి, ఏలేటి దేవేందర్‌రెడ్డి, రాథోడ్ సురేందర్, సద్దాం, విశాల్‌కుమార్, అంబేకర్ పండరి, సుజిల్, లక్ష్మణ్, మదన్‌సింగ్, సంతోష్, నారాయణ, తదితరులున్నారు.

ఇచ్చోడ : సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బజార్‌హత్నూర్, ఆగస్టు 1: బజార్‌హత్నూర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, దీశి రమణ, కవీందర్, ప్రభు, సకేశ్, జానార్దన్, కిశోర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తాంసి, ఆగస్టు 1 : తాంసిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, వినోద్ రెడ్డి, అశోక్, ఉత్తం, నాగరెడ్డి, నర్సింగ్, చంద్రయ్య పాల్గొన్నారు.

తలమడుగు, ఆగస్టు 1 : తలమడుగులో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ తోట వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు కంది నరసింహులు, దేవారి పొచ్చన్న, అబ్దుల్లా, ఆశన్న యాదవ్, అజయ్, మాజీ ఎంపీటీసీ చంటి, అభిరాం రెడ్డి, రమాకాంత్, దేవరావ్, సుదర్శన్ రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, తోట ప్రమోద్, రాంబాయి, పల్లవి, తోట చందు, లక్ష్మణ్, రాగి రామ్ కిషన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలి

కుంటాల, ఆగస్టు, 1: మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు పెంటవార్ దశరథ్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ రజనీకాంత్, దత్తు, సల్మాన్, తదితరులు ఉన్నారు.

మహిళ ఎమ్మెల్యేలపై సీఎం వ్యాఖ్యలపై ఖండన

ఖానాపూర్, ఆగస్టు 1: అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను కించపరిచేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఖానాపూర్ పట్టణంలో తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మును దహనం చేయకుండా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్, నాయకులు రాజగంగన్న, గౌరికర్ రాజు, సుమన్, ప్రదీప్, మహిపాల్, దివాకర్, పెద్ది మల్లేశ్ బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు తెలుసుకోవాలి: డీఎస్పీ

ఇంద్రవెల్లి, ఆగస్టు 1 : మండలంలోని గ్రామ పోలీస్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలోని సమస్యలు తెలుసుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్‌గౌడ్ ఆదేశించారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వీపీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఎస్ఐలతోపాటు పోలీసులు తప్పకుండా తమకు కేటాయించిన గ్రామాలను వారానికోసారైనా సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్ఐ దుబ్బాక సునీల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ఎదులాపురం, ఆగస్టు 1: గ్రోత్ మానిటరింగ్ వీక్‌లో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో బడాతలాబ్ పరిధిలోని 5 అంగన్‌వాడీ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శైలజ, వార్డు ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఆర్పీలు సుజాత, ఉష్, అంగన్‌వాడీ టీచర్ భూదేవి తదితరులు పాల్గొన్నారు.

జైనథ్, ఆగస్టు 1 : జైనథ్‌లో అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీవో వెంకటరాజు తనిఖీ చేశారు. పలు గ్రామాల్లో ప్రత్యేకాధికారులు తనిఖీ చేశారు.

తాగునీటి ట్యాంకర్లలో క్లోరినేషన్ చేయాలి

ఖానాపూర్ రూరల్, ఆగస్టు 1 : ప్రజలు వినియోగించుకుంటున్న తాగునీటి ట్యాంకర్లలో క్లోరినేషన్ చేయాలని డీపీవో పీ. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఖానాపూర్ మండలంలో సత్తనపల్లి, పాత ఎల్లాపూర్ గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు.ఓహెచ్ ఆర్ ట్యాంకులపై ఎక్కి క్లోరినేషన్ చేయించారు. పారిశుధ్య పనులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రత్నాకర్ రావు, కార్యదర్శులు అక్షిత, భోజన్న, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి : డీఆర్డీవో

కుబీర్, ఆగస్టు 1 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని డీఆర్డీవో విజయలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రం కుబీర్‌లోని ఎంపీడీవో, తహసీల్ కార్యాలయ ఆవరణలో, మండలంలోని పార్డి (బీ) ఉన్నత పాఠశాలలో ఆయా శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ సింగ్, తహసీల్దార్ సోము, ఈజీఎస్ ఏపీవో హరిలాల్, ఏపీఎం రమేశ్, టీఏలు, సీసీలు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సోన్, ఆగస్టు 1 : సోన్ మండలంలోని కడ్తాల్, జాఫ్రాపూర్, గంజాల్ గ్రామాల్లో వన మహోత్సవంలో భాగంగా డీఎల్పీవో రమేశ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కలీం, ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బృహత్ ప్రకృతి వనంలో మొక్కలు నాటాలి

తాంసి, ఆగస్టు 1 : బృహత్ ప్రకృతి వనాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. గురువారం మండలంలోని గోట్కూరి శివారులో ఐదెకరాల్లో ఏర్పాటు చేసిన బృహత్ ప్రకృతి వనాన్ని పరిశీలించి 2 వేలకు పైగా నీలగిరి మొక్కలను నాటాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు దేవదాస్, ఏపీవో, ఈసీ గంగయ్య, టీఏ మహేశ్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం

ఎదులాపురం, ఆగస్టు 1 : ఎంబీబీఎస్ మొదటి ఏడాది విద్యార్థులకు వార్షిక పరీక్షలు రిమ్స్ గురువారం ప్రారంభమయ్యాయి. బయోకెమిస్ట్రీ మొదటి పేపర్ పరీక్షకు 121 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరిశీలకుడు నిజామాబాద్ జిల్లా డెంటల్ మెడికల్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సంతోష్, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ పరీక్షలను పర్యవేక్షించారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 1: దివ్యాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పునరావాస అభివృద్ధి ఆర్గనైజేషన్ రాష్ట్ర నాయకులు సట్టి సాయన్న అన్నారు. నిర్మల్ పట్టణంలోని బాలల సదనంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల హక్కులను హరించిందన్నారు. రాష్ట్రంలో దివ్యాంగులకు రూ. 6 వేలు పింఛన్ అమలు చేయాలని బ్యాక్‌లాగ్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, ఇసాక్ అలీ, క్రాంతి కుమార్, ముత్యం, వెంకటేశ్, మధుకర్, సాయన్న, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు బస్ పాస్ మేళాకు స్పందన

బోథ్, ఆగస్టు 1 : బోథ్ బస్టాండ్‌లో గురువారం నిర్వహించిన దివ్యాంగుల బస్ పాస్ మేళాకు విశేష స్పందన లభించిందని ఆర్టీసీ కంట్రోలర్ మల్లెపూల సుదర్శన్ అన్నారు. దివ్యాంగులకు బస్సు పాస్‌లు అందజేశారు. మిగతా దివ్యాంగులకు ఆదిలాబాద్ డిపో నుంచి బస్ పాస్ తీసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పర్వేజ్, దివ్యాంగులకు సంఘం జిల్లా అధికార ప్రతినిధి షేక్ మెహబూబ్, సభ్యులు, మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

ఎదులాపురం, ఆగస్టు 1 : పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం మాట్లాడుతూ టీజీ-ఐపాస్‌లో పెండింగ్‌లో ఉన్న అనుమతుల గురించి చర్చించారు. టీ-ప్రైడ్ స్కీం ద్వారా ఎస్సీ, ఎస్టీ 8 మంది లబ్ధిదారులకు రూ.26.76 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ ఎల్‌డీఎం, ఎంవీఐ, ఏస్టీవో, జేడీఎం, ఏఎల్వో, ఏఈ ఎన్‌పీడీసీఎల్ పాల్గొన్నారు.

ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం

ఎదులాపురం, ఆగస్టు 1: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద విద్యార్థులకు ఉపకార వేతనాలు సర్టిఫికెట్‌లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్‌లో అందజేశారు. క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా 10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లాకు చెందిన ఆశ్రమ పాఠశాల, కనక పూజ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మల్కన్ నందానికి ఇంటర్మీడియట్ చదువుల కోసం ఒక్కొక్కరికీ రూ.15 వేల చొప్పున స్కాలర్ షిప్‌ను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ మొత్తాన్ని సీఏజీఎల్ కంపెనీ కార్పొరేట్ ఆఫీస్, బెంగళూరు ద్వారా సీఎస్ఆర్‌లో భాగంగా అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, సీఏజీఎల్ కంపెనీ డివిజనల్ మేనేజర్ జగదీశ్, ఏరియా మేనేజర్ , బ్రాంచ్ మేనేజర్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయం, రవాణాపై నిఘా పెంచాలి

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 1 : గంజాయి విక్రయం, రవాణాపై నిఘా పెంచాలని ఎస్పీ జానకి షర్మిల సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాశ్ కుమార్, డీఎస్పీ గంగారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'ను విజయవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

ఎదులాపురం, ఆగస్టు 1 : ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పారిశుధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. సమావేశ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా పరిషత్ సీఈవో, డీఆర్డీవో సాయన్న పాల్గొన్నారు.

మెరుగైన విద్యనందించాలి

- ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

ఇంద్రవెల్లి, ఆగస్టు 1 : ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని పీవో ఖుష్బూగుప్తా అన్నారు. గురువారం పిట్టబొంగురం ఆశ్రమ పాఠశాలతోపాటు పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులతోపాటు ఉపాధ్యాయుల హాజరు, నిత్యావసర సరుకుల వివరాల నమోదును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. వంటగదితోపాటు స్టోర్ రూం, తాగునీరు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలన్నారు. పీహెచ్‌సీకి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. గర్భిణులతోపాటు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సంబురాలు

- పటాకుల కాల్చి, మిఠాయిలు పంచిన వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు

ఎదులాపురం, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పునిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేయాలని.. ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అదిలాబాద్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం. జిల్లా కేంద్రం కలెక్టర్ రస్తాలో సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ మాదిగ, అన్న బాహు సాటే జిల్లా అధ్యక్షుడు కాంబ్లె ఉద్ధవ్, జిల్లా సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో బస్టాండ్ వద్ద మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, దళిత మంత్రులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి పెళ్లి నాగన్న, నాయకులు మల్యాల మనోజ్, నక్క రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

భైంసా, ఆగస్టు, 1 : భైంసా పట్టణంలోని అన్నబావు సాటే విగ్రహం వద్ద నిర్వహించిన సంబురాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు సాయిచందర్, గడ్డం తుకారాం, షెల్కె ఆనంద్, గోనేకర్ శంకర్, బాబు, నామత్కర్ దిగంబర్, సంజు, బీజేపీ నాయకులు తాలోడ్ శ్రీనివాస్, ఎనుపోతుల మల్లేశ్, తదితరులు ఉన్నారు.

కుంటాల, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంతో బీఆర్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ పెంటవార్, మగ్గిడి దిగంబర్, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల నుంచి పోరాటానికి తగిన ఫలితం వచ్చిందని సంతోషించారు.

ఎదులాపురం : ఆదిలాబాద్ పట్టణంలో సంబురాలు నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తలమడుగు, ఆగస్టు 1 : మండలకేంద్రంలో నిర్వహించిన సంబురాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమేందర్, నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

బాసర, ఆగస్టు 1 : బాసరలో మాదిగ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ తీశారు. పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్‌రామ్, మాదిగ దండోరా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్, సతీశ్‌రావు, సాయినాథ్, పుట్నాల సాయినాథ్, దేవన్న, మల్లెల నాగరాజ్, సాయి, అశోక్, సుధాకర్ తదితరులున్నారు.

తీర్పును స్వాగతిస్తున్నాం..

ఉట్నూర్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై తీర్పుతో ఆదివాసీ, లంబాడీల ఆందోళనలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని బంజారా యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కపీల్ జాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీ, లంబాడాల సమస్యలను పరిష్కరించవచ్చన్నారు.

బోథ్, ఆగస్టు 1 : బోథ్ నిర్వహించిన సంబురాల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడల స్వామి, అన్నపాక అశోక్, కారం రవి, పాలెపు గోపి, కొంకటి గంగాధర్, నల్ల చిన్నయ్య, పొనగంటి ప్రసాద్, కలిగేట్ లక్ష్మణ్, నల్ల నారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెపూ గణేశ్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ మండల బాధ్యులు బిక్క అశోక్ పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు హర్షనీయం

ఉట్నూర్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు హర్షనీయమని మాదిగ జాగృతి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ నాతరి రమేశ్ పేర్కొన్నారు. వర్గీకరణ చేసే అధికారం ఆయా రాష్ట్రాలకే ఇవ్వడం శుభపరిణామమన్నారు. తీర్పును స్వాగతిస్తూ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు జాన్సన్ నాయక్ పరామర్శ

ఖానాపూర్, ఆగస్టు 1: పట్టణంలోని పలు బాధిత కుటుంబాలను గురువారం ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. మున్సిపాలిటీలోని 8వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకులైన సాబీర్ తల్లి, ముజ్జు, వకిల్ ఇంటికి వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట నాయకులు గౌరికర్ రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖలీల్ తదితరులు ఉన్నారు.

గోసంపల్లెలో పలువురికి పరామర్శ

ఖానాపూర్ రూరల్, ఆగస్టు 1 : మండలంలోని ఇటీవల గోసంపల్లెలో పాము కాటుతో మృతి చెందిన అరుగుల గంగవ్వ కుటుంబంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న ఎక్కలదేవి శంకర్‌ను బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. ఆయన వెంట తోట సుమిత్, రాజగంగన్న, కొక్కుల శేఖర్, ఎక్కల దేవి కుమార్,మోహన్, బూడుదుల నారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సంబురాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాంసి, ఆగస్టు 1 : రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మాజీ ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి అన్నారు. రెండో విడత రుణమాఫీ రైతులకు రూ.లక్షా యాభై వేలు మాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, రామన్న యాదవ్, కప్పర్ల మాజీ సర్పంచ్ నారాయణ, సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంటాల, ఆగస్టు 1 : సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం గడువులోగా రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్ అన్నారు. జాబితాలో పేరు లేకపోతే అధికారులను కలిసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఐటీడీఏ మాజీ చైర్మన్ కనక లక్కేరావ్ వర్ధంతి

ఇంద్రవెల్లి, ఆగస్టు 1: ఐటీడీఏ మాజీ చైర్మన్ కనక లక్కేరావ్ ప్రథమ వర్ధంతిని గురువారం తుమ్మగూడలో నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడుతూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాయిసెంటర్ సార్ మేడి మెస్రం దుర్గు, మాజీ ఎంపీపీ కనక తుకారాం, రాయిసెంటర్ గుత్తేదార్ తొడసం దేవ్‌రావ్, ఆదివాసీ ప్రధాన్ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఆర్కా ఖమ్ము, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్కా బాపురావ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆడ హన్మంత్‌రావ్, జిల్లా కార్యదర్శి సోయం రాందాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గేడం భారత్, మాజీ ఎంపీటీసీలు కోవ రాజేశ్వర్, కనక హనుమంత్ రావ్, బీజేపీ మండలాధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఆడవ్ చంపత్‌రావ్‌పటేల్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, బీజేపీ మహిళా మోర్చా మండలాధ్యక్షురాలు రాథోడ్ రాధిక, తదితరులున్నారు.

బోథ్, ఆగస్టు 1 : ఐటీడీఏ మాజీ చైర్మన్ కనక లక్కేరావ్ సేవలు మరువలేనివని ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న అన్నారు. గురువారం తుమ్మగూడలో కనక లక్కేరావ్ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హామీలు నెరవేర్చిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

కుబీర్, ఆగస్టు 1 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. హామీలు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో పోస్టు చేసిన వారిపై ఫిర్యాదు

తానూర్, ఆగస్టు 1 : అసెంబ్లీలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాటలను వక్రీకరించి ట్రోల్ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గురువారం తానూర్ మండల బీజేపీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివాజీపటేల్, లక్ష్మణ్‌రెడ్డి, సోమ్‌నాథ్, దేవిదాస్‌పటేల్, బద్రి సాచినాథ్, ఎల్లప్ప, బాలాజీ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెసా చట్టం కోఆర్డినేటర్‌గా అర్క వసంత రావు

ఎదులాపురం, ఆగస్టు 1: ఉమ్మడి జిల్లా పెసా చట్టం కార్యక్రమాలను అదనంగా పర్యవేక్షించేందుకు కో ఆర్డినేటర్ వసంత రావును నియమించినట్లు ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా పెసా చట్టం కార్యక్రమాలపై ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆర్జీయూకేటీలో 4వ విడుత ఎన్‌సీసీ మెరిట్ జాబితా విడుదల

బాసర, ఆగలస్టు 1 : బాసర ఆర్జీయూకేటీలో ఆరు సంవత్సరాల సమీకృత విధానం కోర్సుల్లో ప్రవేశానికి నాలుగవ విడుత, ఎన్‌సీసీ కేటగిరికి సంబంధించిన విద్యార్థులకు ఎంపిక జాబితాను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. వివరాలను ఆర్జీయూకేటీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. ఎంపికైన విద్యార్థులకు ఆగస్టు 3న కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

ఈ నెల 31 వరకు పోలీస్ యాక్ట్

ఎదులాపురం, ఆగస్టు 1 : శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈనెల 31వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పేర్కొన్నారు. జిల్లాలో పోలీసు అధికారులు ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు సమావేశాలు నిర్వహించరాదన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నర్సింగ్ సూపరింటెండెంట్

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 1: నిర్మల్ వైద్య కళాశాల దవాఖాన నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1గా కే వనజ బాధ్యతలు స్వీకరించారు. ఆదిలాబాద్ రిమ్స్ నుంచి నిర్మల్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా దవాఖాన సిబ్బంది అభినందనలు తెలిపారు.

చోరీ కేసులలో నిందితుడి అరెస్ట్

ఎదులాపురం, ఆగస్టు 1 : రెండు కేసులకు సంబంధించిన పాత నేరస్తుడు రాథోడ్ యువరాజ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు. గురువారం టూ టౌన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసులోకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. టూ టౌన్ పరిధిలో మే నెలలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర నుంచి కారు అద్దెకి తీసుకొని, అందులో ఓ ప్రయాణికుడిని ఎక్కించుకొని అతనికి మాయమాటలు చెప్పి అతని వద్ద నుంచి రూ.2500, తులం బంగారం ఉంగరం తీసుకొని పారిపోయాడు. అలాగే మావల పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెలలో ఉట్నూర్ నుంచి టీచర్‌కి లిఫ్ట్ ఇచ్చాడు. కారులో టీచర్ ఫోన్ మరిచిపోవడంతో ఫోన్ లాక్ ఓపెన్ చేసి రూ.94500 విత్ డ్రా చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి నిందితుడిని పోలీసులు, ఐడీ పార్టీ పోలీసులు నరేశ్, రమేశ్, క్రాంతి, సుధాకర్ రెడ్డి, నరేందర్ సహకారంతో పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.